సాక్షి తిరుపతి

గురువారం । 9 । నవంబర్ । 2023

పారదర్శకంగా 'చెంగాళమ్మ' పద్దులు



దువ్వూరు బాలచంద్రారెడ్డి

సూళ్లూరుపేట : చెంగాళమ్మ పరమేశ్వరి బ్రహ్మోత్సవాల పద్దులను పారదర్శకంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో అమ్మవారికి వచ్చిన విరాళాలు, తిరునాళ్లకు అయిన ఖర్చు వివరాలతో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆలయంలోని కల్యాణ మండపంలో శ్వేతపత్రం విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలు, అధికారులు, వలంటీర్లు, భక్తులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వంకా దినేష్‌కుమార్, ఎంఎం పద్మజ పాల్గొన్నారు.



ప్రచార రథం ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

కుప్పం నుంచే గెలుపు ప్రారంభం

- నేతలు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రామకుప్పం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కుప్పం నుంచే ప్రారంభమవుతుందని, ఆ మేరకు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గుడుపల్లె పర్యటనకు విచ్చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డికి ఆంధ్ర–కర్ణాటక సరిహద్దు ప్రాంతం రాజుపేట రోడ్డులో నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైఎస్సార్ సీపీ కుప్పం నియోజకవర్గ ప్రచార రథాన్ని మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ గెలుపునకు నేతలు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. చంద్రబాబు హయాంలో జరగని అభివృద్ధి నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, జానపద కళల సంస్థ చైర్మన్ నాగభూషణం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, రామకుప్పం, బైరెడ్డిపల్లె ఎంపీపీలు సుబ్రమణ్యం, రెడ్డెప్ప, కృష్ణమూర్తి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచ్‌లు సికిందర్, రాజగోపాల్, పార్టీ టౌన్ అధ్యక్షుడు అప్పి, మురుగేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి టీడీపీ నేతలు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో బుధవారం రామకుప్పం మండలానికి చెందిన టీడీపీ నేతలు వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలోకి చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరినవారిలో గెర్నిపల్లెకు చెందిన సుధాకర్‌రెడ్డి, సగినేకుప్పానికి చెందిన జగదీష్, మొద్దులవంకకు చెందిన కేశవులు ఉన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, కుందనందనరెడ్డి, బోర్‌వెల్ చెంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నేతలు

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 61,640 మంది స్వామివారిని దర్శించుకున్నారు. 19,064 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టికెట్లు లేనివారికి 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక టికెట్లు ఉంటే 2 గంటల్లో దర్శనమవుతోంది.

రేపు తిరుపతిలో జాబ్ మేళా

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతి పద్మావతీపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఉప ఉపాధి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆ మేరకు ఉప ఉపాధి అధికారి ఎస్.వెంకటరమణ బుధవారం తెలిపారు. మేళాలో ఓరియన్ కార్పొరేట్ అలియన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొని ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. డెలివరీ బాయ్స్ ఉద్యోగానికి పదో తరగతి, ప్రాసెసింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఉద్యోగానికి ఏదేని డిగ్రీ విద్యార్హతని వెల్లడించారు. 18 నుంచి 30ఏళ్ల లోపు యువతీయువకులు 89191 56040 నంబరులో సంప్రదించాలని , www. ncs.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

కారు ఢీకొని గేదెలకు గాయాలు


గాయపడిన గేదెలు, (ఇన్‌సెట్)ధ్వంసమైన కారు

రాపూరు : మండలంలోని వేపినాపి గ్రామంలో బుధ వారం వేకువజామున కారు ఢీకొని ఐదు గేదెలు గాయపడ్డాయి. నెల్లూరు నుంచి రాజంపేట వైపు వెళుతున్న కారు అదుపు తప్పి పెంచలయ్య, రామకృష్ణ ఇళ్ల పైకి దూసుకెళ్లి పక్కనే ఉన్న పశువుల కొట్టాన్ని ఢీకొని బోల్తాపడిం ది. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా జరిగిన ప్రమా దంలో పెంచలయ్యకు చెందిన గేదెలకు గాయాల య్యాయి. రామకృష్ణ ఇంటి ముందు భాగం ధ్వంస మైంది. కారు నుజ్జునుజ్జు కావడంవతో అందులోని ఆరుగురిలో ఓ వ్యక్తి గాయపడాడ్డడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు దుకాణాల్లో చోరీ


దుకాణం వద్ద విచారిస్తున్న ఐడీ పార్టీ పోలీసులు

నాయుడుపేటటౌన్ : పట్ట ణంలోని పెద్ద మసీదు సమీ పంలోని మూడు ప్రొవిజన్స్ దుకాణాల్లో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాలు.. మసీదు వద్ద కూరగాయల మార్కెట్ పక్కనే ఉన్న వీబీఎస్, కృష్ణ వేణి, గణపతి నాడార్ ప్రొవి జన్స్ దుకాణాల్లో సుమారు రూ.10వేలకు పైగా నగదు, రూ.5వేల విలువైన సరుకులు అపహరించారు. సీఐ నరసింహారావు, ఐడీ పార్టీలతో కలిసి ఘట నస్థలాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఐడీ పార్టీ పోలీసులతో పరి శీలనలు చెయించి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని అదృశ్యం

గంగాధర నెల్లూరు: మండలంలోని వీరకనెల్లూరుకు చెందిన విద్యార్థిని అదృశ్యం అయ్యింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. వీరక నెల్లూరు గ్రామానికి చెందిన బాలిక (16) గత నెల 20 తేదీన అదృశ్యం అయ్యింది. పలుచోట్ల గాలించినా ఆచూకీ లభించలేదు. సరిహద్దులోని తమిళనాడు రాష్ట్రం ఇడియకుప్పం గ్రామానికి చెందిన బాబు కుమారుడు (18) కూడా ఆరోజు నుంచి కనిపించడం లేదు. ఇతనిపై వారు ఫిర్యాదులో అనుమానం వ్యక్తం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పవిత్రం.. పద్మ సరోవరం

- సిరులతల్లి పుష్కరిణికి సరికొత్త హంగులు
- అమ్మవారి వైభవం చాటేలా ఆధునికీకరణ
- రూ.9కోట్లతో పక్కాగా పనులు పూర్తి



తిరుచానూరు(చంద్రగిరి) : తిరుచానూరు పద్మా వతీదేవి కార్తీక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా పరమ పవిత్రమైన పద్మ సరోవర పుష్కరిణిని సరికొత్త హంగులతో ఆధునికీకరించారు. అమ్మవారి వైభవం చాటేలా సుమారు రూ.9కోట్ల వ్యయంతో పనులు పూర్తి చేశారు. పుష్కరిణికి నలువైపుల ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేయడంతో పాటు ఒకే సారి సుమారు 20వేల మంది భక్తులు పుణ్యస్నానమాచరించేలా తీర్చిదిద్దారు. తిరుమల తర్వాత అమ్మవారి పుష్కరిణిలో కూడా నిత్యం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేలా సుమారు 70వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునీకరిస్తు న్నారు.

ఆకట్టుకుంటున్న ఇత్తడి గ్రిల్స్


పుష్కరిణి చుట్టూ గతంలో ఉన్న ఇనుప గ్రిల్స్‌ను తొల గించిన అధికారులు ప్రదేశంలో ఇత్తడిని గ్రిల్స్‌ను ఏర్పాటు చేయడంతో పుష్కరిణి నూతన శోభను సం తరించుకుంది. అలాగే స్థపతులతో శిల్ప సౌందర్యం ఉట్టిపడేలా రాతి కట్టడాల నిర్మాణం చేపట్టారు. పుష్క రిణి చుట్టూ ఉన్న 22 గేట్ల స్థానంలో ఇత్తడి గేట్లను ఏర్పాటు చేశారు. గతంలో పుష్కరిణిలో స్నానం ఆచరిం చే భక్తులకు మెట్లు ఇబ్బందికరంగా ఉండేవి. ఎగుడుది గుడుగా ఉండటంతో తరచూ భక్తులు కింద పడిపోయే వారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారుల కర్ణా టక తుమ్‌కూర్ సమీపంలోని సిరా అనే పట్టణం నుంచి ప్రత్యేకంగా బండరాళ్లను తీసుకొచ్చి మెట్లు నిర్మించారు. బండ గరుకుగా ఉండటంతో పాటు సమాంతరంగా, అన్ని వయస్సుల వారు ఎక్కేందుకు వీలుగా వీటిని సిద్ధం చేశారు. పుష్కరిణి చుట్టూ తిరుమల తరహాలో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. దీంతో పాటు పుష్కరిణి ప్రవేశ మార్గాలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంక రించడం విశేషం.


స్వామి, అమ్మవార్ల కటౌట్లు

భక్తులందరూ తిలకించేలా..

అమ్మవారి పుష్కరిణి వద్ద విశేష పర్వదినాలతో పాటు పంచమి తీర్థం రోజున స్నపన తిరుమంజనం, తర్వాత చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీ. అయితే గతం లో పుష్కరిణిలో నుంచి అమ్మవారి స్నపన తిరుమం జనం తిలకించేందుకు భక్తులకు సాధ్యపడేది కాదు. సమస్యను గుర్తించిన టీటీడీ ఇంజినీరింగ్ అధికారులు పసుపు మండపం ఎత్తు తగ్గించాలని నిర్ణయించారు. అందులో భాగంగా పుష్కరిణి ఆధునికీకరణతో పాటు పసుపు మండపం ఎత్తు తొలగించారు. దీంతో అమ్మ వారికి పసుపు మండపంలో జరిగే ఉత్సవాలను భక్తులు తిలకించే వెసులుబాటు కల్పించారు.

> **లక్ష మంది అంచనా..!**
>
> అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజు పంచమితీర్థా నికి సుమారు లక్ష మంది భక్తులు తరలివస్తారని అంచనా వేశాం. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తు న్నాం. తిరుమల తరహాలో భక్తులు నిత్యం పుష్కరి ణిలో స్నానం ఆచరించేలా చర్యలు తీసుకున్నాం. అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభ వంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నాం.
>
> – గోవింద రాజన్, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈఓ


పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసిన స్నానఘాట్లు


విద్యుత్ దీపాలంకరణలో అమ్మవారి ఆలయం

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం


విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న చిత్తూరు డీఈఓ విజయేంద్రరావు

కార్వేటినగరం: ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా బోధన కొనసా గాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజ యేంద్రరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్కే ఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా విద్యాబోధన చేయాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించి అత్యుత్తమ మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన సాగాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి టీచర్ల సమస్యలు


చిత్తూరు కలెక్టరేట్ : టీచర్ల సమస్యలను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాశ్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆపస్ (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలాజీ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లా డుతూ అపరిష్కృతంగా ఉన్న టీచర్ల సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. 2003 డీఎస్సీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం జారీచేసిన 57 మెమో ప్రకారం పాత పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. టీచర్ల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు ఉపసంహరించు కోవాలని తెలిపారు. ప్రతి ఉన్నత పాఠశాలకు విద్యార్థులతో సంబంధం లేకుండా హెచ్‌ఎం, పీడీ పోస్టులను కేటాయించాలని కోరారు. డీఈవో పూల్‌లో ఉన్న పండిట్, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్‌లకు ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు.

అనుమానాస్పదస్థితిలో కూలీ మృతి


వామనమూర్తి మృతదేహం (ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటో)

గుడుపల్లె: మండలం లోని యామగానిపల్లె స మీపంలోని పెద్దవంక గ్రామానికి చెందిన కూలీ వామనమూర్తి(38) అనుమానాస్పదస్థితి లోబుధవారం మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు వివ రాలు.. యూనివర్సిటీ క్రాస్ నుంచి వామనమూర్తి సాయంత్రం పనులు పూర్తి చేసుకుని ద్విచక్రవాహనంలో ఇంటికి బయలుదేరాడు. ఇదే సమ యంలో రోడ్డు పక్కన ఉన్న ఒక కల్వర్టు వద్ద రోడ్డు పక్కన ద్విచక్రవాహనం చాలా సేపు పడి ఉండడాన్ని స్థానికులు గమనించారు. చుట్టూ వెతకగా పక్కనే ఉన్న కల్వర్టు వద్ద తలకు తీవ్ర గాయాలై వామనమూర్త మృతి చెంది ఉన్నాడు. వెంటనే వారు గుడుపల్లె పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ లక్ష్మీకాం త్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని స్థానికులను విచారించారు. మృ తుని కుటుంబసభ్యులను పిలిపించారు. సమీపంలో హంద్రీ–నీవా కాలువ గుట్టపై కంకరను తరలించే టిప్పర్ ఢీకొని మృతి చెంది ఉంటాడని, గొడవ జర గడంతో కొందరు కొట్టి చంపారని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. వామన మూర్తికి ఎవరూ విరోధులు లేరని కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. పోలీ సులు విచారణ చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి


రామప్ప(ఫైల్)

రామకుప్పం: మండలంలోని కెంచనబళ్ల పంచాయతీ పచ్చార్లమాకులపల్లెలో బుధవారం విద్యుదాఘాతం తో రైతు రామప్ప మృతి చెందాడు. కుమారుడు వసం త కుమార్ రామకుప్పం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు..రామప్పకు చెందిన పొలంలో విద్యుత్ తీగ వారం కిందట తెగి పడిపోయింది. విష యాన్ని రామప్ప స్థానిక లైన్‌మెన్ మునిరాజుకు ఫిర్యాదు చేశాడు. బుధవారం మధ్యాహ్నం కేశవులు అనే వ్యక్తి లైన్‌మెన్ మునిరాజు పంపాడు, విద్యుత్ తీగ సరిచేస్తానని చెప్పాడు. సహకరించాలని రామప్ప కుటుంబ సభ్యులను కేశవులు కోరాడు. రామప్ప, అతని చిన్న కుమారుడు సుబ్రమణ్యం,అన్న కుమారుడు బాలు, బావమరిది రేవగౌడు విద్యుత్ తీగను లాగేందుకు సాయం చేశారు. ఈ క్రమంలో తీగలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా కావడంతో అందరూ షాక్‌కు గురయ్యారు. రామప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలినవారు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. లైన్‌మైన్ మునిరాజు,అతని సహాయకుడు కేశవులు నిర్లక్ష్యంతో తన తండ్రి మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

హ్యాండ్ బాల్ రాష్ట్ర పోటీలకు ఎంపిక


పృథ్వీకుమారి

నింద్ర: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న పృథ్వీకుమారి అండర్–14 హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం శివయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల బుచ్చినాయుడుకండ్రిగలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొన్న పృథ్వీకుమారి ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి విజయ వాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ బాలిక పాల్గొంటుందని తెలిపారు.